
జయంపు కృష్ణ

# భయం

మామూలుగా సాయంకాలానికి ఊరి నడి ఒడ్డున ఉన్న రచ్చమీద పది మంది మధ్య కూర్చొని తళతళ లాడుతూ కబుర్లు చెబుతూండే సత్యం ముఖం ఈవేళ ఎందుకో వెలవెల బోతూ ఉంది.

కళావిహీనమై ఉన్న వదనంతో చెప్పసాగాడు తన చుట్టూ మూగిన జనానికి.

"అంతా రెప్పపాటులో జరిగిపోయింది. టౌన్‌లోంచి వస్తూ ఉన్నాను. పొద్దు పోయింది. చీకట్లో నడుస్తూ ఉన్నాను. సగానికి వచ్చేటప్పటికి నా కాలి క్రింద మెత్తగా ఏదో పడడమూ, బుస్సుమన్న శబ్దం రావడమూ, నేను భయపడి ఎగిరి ముందుకు దూకడమూ— ఓ క్షణంలో జరిగిపోయింది. చేతిలో ఉన్న బాటరీ లైటు వేశాను. పాము. . . నాగుపాము. పడగమీద చారలుకూడా స్పష్టంగా కనిపించాయి. ఇంకా కుబుసముకూడా వదల్లే



వేమో. . . మిలమిల మెరుస్తూ ఉంది! బుసకొడుతూ, ఇసుకలో మెలికలు తిరుగుతూ వెళ్ళిపోయింది. దాన్ని, దాని ఆకారాన్ని చూసిన నాకు చెమట పట్టింది. అది కాటేసి ఉంటే? ఊహూ... ఇంకేమైనా ఉందా? ఆ నాగు విషం నా శరీరంలోకి చొరబడి ఉంటే నేనా ఏరు దాటేవరకైనా నమ్మకం లేదు. అక్కడికక్కడే పడి చచ్చి ఉందును, రక్తం కక్కి. . ." ఆ సంఘటన అక్కడే జరిగినట్లు చెప్పుకుపోతున్నాడు సత్యం.

పక్కవాళ్లంతా నిశ్శబ్దంగా, భయంగా వింటున్నారు.

ఓ ధైర్యశాలి గొంతు పెకలించుకొని, "దాన్ని అక్కడే కొట్టి పారెయ్యవలసింది" అన్నాడు.

"సరేలే! అసలే భయంతో కొట్టుమిట్టాడుతూంటే... ఇంకా కొట్టడమే!" మరో మనిషి గుండెల మీద చెయ్యి అన్నుకున్నాడు.

"అందుకే పెద్దలు ఊరకే అన్నారా చీకట్లో వెళ్ళేటప్పుడు దీపం, కర్ర, చెప్పులు ఉండాలని!" ఓ పెద్ద మనిషి మూలిగాడు.

"ఇంతకూ అది మన సత్యాన్ని వదిలి పెడుతుందంటారా?" ఆ మూలిగిన నరసయ్యను అడిగాడు గోపాలం.

"అబ్బే! తోక తొక్కిన నాగు— అని ఊరకే అన్నారా మన పెద్దోళ్ళు. అది పగపెట్టి తీరుతుంది. త్రాచు పగ పట్టిందంటే కాటేసే వరకు ఉగ్గపడుతుంది." నరసయ్య నమ్మకంగా అన్నాడు.

సత్యం గుండెల్లో ఏదో గుచ్చుకున్నట్లయింది. రచ్చ దిగువ నిలుచుని వింటున్న కావలివాడు, "అయ్య సెప్పేది నిజమే, బాబుగోరూ? నాగు నమ్మకంగా పగపెడతాది. ఒక సారంటా, మా అయ్య అయ్య ఒక తాసుపామును కొట్టబోతే, అది తప్పించుకొని పారి పోయిందంట. పోయి, ఇల్లెక్కిందంట. 'ఆఁ. . . అదెం సేద్దిలే ఎదవసన్నాసి'— అని మా అయ్య అయ్య సందాల కూడు తిని, తొంగున్నాడంట. సగం రాత్తిరికి సూరుకప్పు లోంచి నాగు దిగొచ్చి, మా అయ్యఅయ్యను కరిసి, సంపేసిందంట" అన్నాడు.

గుంపులోని మరొకతను:— "అంతెందుకు, మా సేద్యగాడు ఓ త్రాచును అలాగే గడ్డపారతో చంప బోయాడు. అది సగం తెగి, ముందు భాగం తప్పించుకుంది. మూడు రోజుల తరవాత ఓ రాత్రి తిండి తినే సమయంలో, దడి దగ్గర చేతులు కడుక్కుంటూంటే కాటేసి, అది అటు చచ్చింది. మా సేద్యగాడు ఇటు పొంగ కక్కి చచ్చి పోయాడు. దాని పగ, పట్టుదల అలాంటిది మరి?" అని పాము పగను గూర్చి చెప్పాడు.

"మరి మా తాతయ్య చెబుతూ ఉండేవాడు. . ." నరసయ్య చెప్పసాగాడు తాపీగా చుట్ట ముట్టించి. "ఎవడో ఎక్కడో నాగుపామును— చీకట్లో— తోక తొక్కాడట. అది తప్పించుకొని పారిపోయింది, కొడదామనుకుంటే. అది ఖచ్చితంగా పగ పెడుతుందనీ, తనను కాటేసి తీరుతుందనీ భయపడి ఆ ఊరే వదిలేసి మరో ప్రాంతానికి వలస పోయాడట. అక్కడ కూలీకి పోయి, తలపాగా గట్టుమీద పెట్టి, చేలో సైరు కోశాడట. పని అయిపోగానే కాళ్ళూ, చేతులూ కడుక్కొని, తలపాగా దులిపి, తలకు చుట్టుకుందామని నెత్తికెత్తాట. అందులో కొచ్చి దాగిన పగబట్టిన నాగు కాటేసి, అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడట."




అప్పుకోసం...

చిత్రం—కె. వి. రాఘవస్వామి (అర్ధవరం)

అంటే, 'ఎరిగి చేసినా, ఎరగక చేసినా తప్పు తప్పేనన్న మాట? తోక తొక్కినా, చురుకు తగిలినా నాగు పగ పెడుతుంది? . . . ఉగ్గ పడుతుంది? ?. . . ఎక్కడున్నా, ఏం చేస్తున్నా, ఎంత దూరం వెళ్ళినా. . . వెంటాడి, కాటేసి, కసి తీర్చుకుంటుంది నాగు?" రోదసిలో రాకెట్ ఇంజన్ ఫెయిల్ అయినట్లు తెలిసిన అంతరిక్ష యాత్రికునిలా అయి పోయాడు సత్యం.

వారి మాటలు వింటూ ఉంటే చెమటలు పట్టసాగాయి. మోకాళ్ల మీద తల పెట్టుకున్నాడు సత్యం.

ఇంతలో— ఆ జనంలోంచి కాస్త చదువు కున్న శర్మ లేచి, "ఆగండయ్యా! మీరూ, మీ కథలూను. అసలే భయపడు తున్నాడు సత్యం. మీరు మీమీ పాల లతో మరీ హడల గొడ్తున్నారు. అన్నీ ఉత్త కథలే? లేకపోతే పామేమిటి, పగపట్టడం ఏమిటి? అన్ని దినాలు ఆగి, అంతంత దూరం ప్రయాణం చేసి, అలా పగ తీర్చుకోవడం ఏమిటి?? కథ చెప్పినా తలా, తోకా ఉండాలి. అన్నీ గాలికబుర్లే?" సత్యానికి ధైర్యం చెబుతున్నట్లు అన్నాడు శర్మ.

"అంతగా అయితే ఆ దారిన వెళ్లడం మానేస్తే సరి!" అందుకున్నాడు గోపాలం.

"అదెట్టా సిలవుద్ది . . . తొను గాలి సోకందే మనోడికి ఊపిరాడదే! రోజా బస్సుకు పోవాలంటే మాటలా?" మరొకతడు హెచ్చరించాడు.

"ఇప్పు డా దారిన వెళ్లినా కొంపలేం మునగవు. కాకపోతే కాస్త పెందరాళే ఇల్లు చేరుకుంటే సరి!" సర్దాడు శర్మ.

వారందర్నీ భయం చుట్టుకున్నట్లు చీకట్లు ముసురుకున్నాయి.

దూరాన 'అంది అందని వాడి బతుకు లాగ' విధి లేక వెలుగుతూంది. పంచాయతీ వీధి దీపం!

పాములన్నీ చీకట్లో కలిసిపోయి,, భూమి మీద ప్రాకులాడుతున్నట్లు కలవరంగా ఉంది— అక్కడున్న వాళ్లకు.

ఒక్కరొక్కరే మెల్లగా జారుకుంటు న్నారు.

చివరికి శర్మ, సత్యం మిగిలారు.

"నువ్వేం భయపడకు, సత్యం. అవన్నీ నమ్మకు. అసలు ఆ విషయాన్నే మరిచిపో.

జీవితంలో సంభవించే ప్రతి చిన్న సంఘటననూ అలా భూతద్దంలో పెట్టి చూస్తూ, మరీ అంత సున్నితంగా ఆలోచిస్తూ కూర్చుంటే ఇంకేం సాధించలేం మనం. పొద్దు పోయింది. లే. ఇంటికి పోదాం" శర్మ సత్యం భుజం తట్టాడు.

జీవం లేనివాడిలా లేచాడు సత్యం.

'అన్నీ అర్థం అవుతుంది తనకు. మరి తనలోని రక్తం వారి మాటలను నమ్మకుండా ఉండలేక పోతూంది. ఎందుకని?. . .'

"నా కెందుకు భయం!" రాని నవ్వును పట్టి, బలవంతాన తెచ్చి పెట్టుకొని ఇంటిదారి పట్టాడు సత్యం.

• • •

అది— హిందూ దేశంలో ఒక పల్లెటూరు. ఆ ఊరికి దగ్గరగా ఒక టౌన్. ఆ టౌనుకు ఆ ఊరి నుండి బస్సులో వెళ్ళాలంటే చుట్టూ 6 కిలోమీటర్లు ఉంటుంది. అడ్డం పడి వెడితే, దాదాపు ఒక కిలోమీటరు ఉంటుంది. ఊరికి పక్కనే పెద్ద ఏరు. ఏటి అవతలి ఒడ్డున మామిడితోపు. టౌన్‌కు వెళ్ళాలంటే ఈ ఏరు దాటుకొని, ఆ మామిడితోపు పక్కగా వెళ్ళాలి.

సాధారణంగా ఆ ఊరి వాళ్ళు సినిమాకు వెళ్ళాలన్నా, మరే పనికి అయినా ... ఆడా, మగా అడ్డదారినే వెళ్ళేస్తుంటారు ఆ టౌన్‌కు. అది అంది పుచ్చుకున్నట్లుంటుంది వాళ్ళకు. వానొస్తే, ఏరొస్తేనే బాధ. అప్పుడు బస్సు ప్రయాణం తప్పదు.

ఆ ఏటికి వంతెన కావాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు వాళ్ళు. అది ఎన్నికల వాగ్దానంగానే మిగిలిపోయింది. పేపర్లో ఆ మాటే అనుకోరు ఆ ఊరివాళ్ళు.

ఆ ఊళ్ళో— ఒక మామూలు రైతు కొడుకు సత్యం. ఆ పక్క టౌన్‌లో చదువని పంపిన సత్యం ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్ష మీద చూపలేని శ్రద్ధ పేకలో ఇంటర్నేషనల్ మీద చూపాడు. ఫలితంగా పరీక్ష తప్పాడు. కానీ, ఇంటర్నేషనల్ మజా చవి చూచి, దాన్ని మరిచిపోలేని ఘాటు ప్రేమికు డయ్యాడు.

అందుకే—తండ్రికి కోపం వచ్చి, ఆ ఊరి మరో రైతు కూతుర్ని తెచ్చి సత్యానికి పెళ్ళి చేశాడు. గౌరితోపాటు వారి ఆస్తిలో చేరిన మరో రెండెకరాల పొలంలో ఇక వ్యవసాయం చేసుకొని బ్రతకమని తనయుని ఆదేశించాడు. గౌరికి, సత్యానికి ఒక బాబుకూడా.

పెళ్ళయినా—టవునుకు రోజుకు ఒకమారైనా వెళ్ళి రానిదే, టౌన్ గాలి పీల్చుకోనిదే అది జీవితం అనిపించదు సత్యానికి. అది అతని అలవాటు అనండి, లేక బలహీనత అనండి!

అలా రాత్రి టౌన్ నుంచి అడ్డదారిన వస్తున్న సత్యం ఏట్లో నాగుపామును తొక్కాడు.

పెరట్లో జామచెట్టు పక్కన నులక మంచం మీద అడ్డంగా పడుకొని ఆలోచిస్తున్నాడు సత్యం.

ఎంత మరిచిపోదామన్నా మరపుకు రాని ప్రేయసిలా వెంటాడుతూంది ఆ నాగు.

పరసయ్య, కావలివాడు, మరొకడు, గోపాలం, శర్మ— వాళ్ళు చెప్పింది నమ్మడమా? మానడమా? ? ఆలోచించి, ఆలోచించి చివరికి ఓ నిర్ణయాని కొచ్చాడు సత్యం. ఇక ఆ దారికి కొన్నాళ్ళపాటు స్వస్తి చెబితే, అదే మరిచిపోతుంది అనుకుంటున్నాడు.

అంతలో—

పక్కగా చరచర చప్పుడు వినిపించడంతో, చటుక్కున తల తిప్పి చూశాడు సత్యం. గౌరి!

సత్యం గుండెలు చల్లబడ్డాయి.

వెన్నెలను ఇంతవరకూ గమనించలేదు సత్యం. లోకమంతా తెల్లని వెన్నెల ఫేస్ పౌడర్‌ను పులుముకొని, తెల్లని చుక్కలున్న నీలిరంగు చీరను కట్టుకొని మెరిసిపోతూ ఉంది.

పెరటి మూలగా ఉన్న మల్లెపందిరి పూసిన మల్లెల పరిమళాలు మత్తెక్కిస్తున్నాయి.

"ఇక్కడ పడుకొని ఉన్నారా?"

తలకు పోసుకుంది కామోసు! తల వెనక్కు వాల్చి, చేతి వేళ్ళతో వెంట్రుకలను చిక్కు తీస్తూ ఆ మాట అన్నది గౌరి.

జాకెట్టు ముందు భాగం కొక్కేలు ఇంకా పెట్టుకోలేదు. అందులోంచి ముందుకు ఎగదన్నే ఎత్తు రొమ్ముల్ని చూచి, మైకం ఆవరించినవాడిలా కుచ్చెళ్ళ మీద చెయ్యి వేసి, ముందుకు లాగాడు సత్యం.


తూలి ముందుకు పడబోయి, చేతులు ఆన్చి, అతని ముఖం దగ్గరగా వంగి ఆగిపోయింది గౌరి.

దోరగా నవ్వి, ఇంతలేసి కళ్ళతో మత్తుగా చూస్తూ లేచి నిలుచుంది యథాలాపంగా.


ఆమెలో మిసమిస చూచేటప్పటికి కుబుసము వదలని నాగు గుర్తొచ్చింది సత్యానికి!

చివుక్కున లేచి కూర్చున్నాడు.

"భోజనం చేద్దురుగాని, రండి!" ఆప్యాయంగా భర్తను పిలిచింది గౌరి. తలవెంట్రుకలు ముడి వేసుకొని, రవిక కొక్కేలు వేసుకొంటూ ఇంట్లోకి దారి తీసింది.



ప్రసాధనం



చిత్రం—ఎమ్. ఖాదర్‌బాషా (మద్రాస్-17)

మంత్రముగ్ధుడిలా అనుసరించాడు సత్యం.

• • •

సరిగ్గా పదిహేను రోజులకు సత్యం ఆకారంలో మార్పు వచ్చింది. గడ్డం పెంచాడు. కళ్ళ లోపలికి లొక్కు పోయాయి. మనిషి బాగా నీరసించి పోయాడు.

'అంతా యాంత్రికంగా ఉంది బ్రతుకు — అటు చదువులకీ, ఇటు వ్యవసాయానికీ సరిగా పనికిరాకపోయా నవే దెప్పులతో పేవుకు తింటున్నారు నాన్నగారు. ఆయన సలా అంటున్నా వినక, ఏ పనీ పట్టించుకోరేం?— అంటూ సాధిస్తున్నది ఇల్లాలు. . . ప్చ్. . . అంతా అసమర్థుడిగా చూస్తున్నారు తనను ఈ మధ్య మరీను. . .

అలా టౌన్‌కు వెళ్ళగలిగితే ఇవన్నీ మరిచిపోవచ్చు. ఈ పాము దొక కొత్త సమస్య అయి కొరుక్కు తింటూంది. అది పగ పట్టి కాటేసేమా, మానేమా కాని, ఈ లోపల తన ప్రాణాలు నిజంగా పోయేలా ఉన్నాయి, దాని తాలూకు భయంతో. . .'

నిరాశ, నిస్పృహలతో నీరసించి పోతున్న నిరుద్యోగిలా వేదాంతం మాట్లాడసాగాడు సత్యం. ఈ విషయాన్ని చివరకు శర్మతో చెప్పకోకుండా ఉండలేక పోయాడు.

అవాళే—

సాయంకాలం అందరూ సమావేశం అయ్యారు అదే రచ్చమీద.

ఓ తీర్మానానికి వచ్చారు.

శర్మ దాన్ని ఇలా చెప్పాడు:

"మీరు ఏవేవో చెప్పి సత్యం మనస్సు పాడుచేశారు. చూడండి, అతను ఎలా తయారయ్యాడో? టౌను వెళ్ళడం కూడా మానేశాడు. సత్యం భయపడ్డాడు. అతనినుంచి ఆ భయం పోతేకాని, మరలా మామూలు మనిషి కాలేడు. అందుకని ఒక్కసారి అతడు అడ్డదారిన టౌన్‌కు వెళ్ళొస్తే, అతనిలోనిబిడి కృతమై ఉన్న ఆ గిరి పోతుంది. ధైర్యం వస్తుంది. కావున రేపు సినిమాప్రోగ్రామ్ వేయబడింది. సత్యం ఒక్కడే వెళ్ళేందుకు వీలులేదు. మనం అందరం అతని వెంట అండగా ఉండాలి. అందరి చేతుల్లో బాటరీలైట్లు వెలగాలి. చుట్టూ మనం, మధ్య సత్యం ఆ వెలుగులో నడవాలి. ఇష్టమున్నవాళ్ళు రావచ్చు. . ."

ఆగి అందరి వెప చూశాడు శర్మ.

గోపాలం, మరో ముగ్గురు వస్తా మన్నారు. నరసయ్య, కావలివాడు, మరో నలుగురు రావన్నారు. సత్యం, శర్మతో బాటు మొత్తం ఆరు మంది అయ్యారు.

ఒక్కొ బిక్కుమంటూ వాళ్ళ నిర్ణయాన్ని ఒప్పుకున్నాడు సత్యం.

• •

చుట్టూ వాళ్ళు, మధ్య సత్యం టౌన్‌కు అడ్డదారిన సినిమాకు బయలు దేరారు.

వెళ్ళేటప్పుడు అంత భయం వెయ్య లేదు కాని, తిరిగి వచ్చేటప్పుడే కొస్త వెనుకంజ వేశాడు సత్యం. శర్మ గుండె దిటవు పరిచాడు.

తదితర మిత్రులు "మేమంతా చుట్టూ లైట్లతో ఉన్నాంగా?" అన్నారు.

'అవును. ఒకవేళ పాము వస్తే వారిని దాటుకొనేగా తన దగ్గరికి రావల సింది. ఈ లోగా వాళ్ళు. . .' సత్యం ధైర్యం తెచ్చుకున్నాడు.

అతని చేతిలోకూడా లైటు ఉంది.

ఒకరిద్దరి చేతులలో రెండు కర్రలు కూడా ఉన్నాయి. సినిమా నుండి తిరిగి వస్తున్నారు, మాట్లాడుకుంటూ. . . నవ్వుకుంటూ.

మామిడితోపు దాటుకొని, ఏటి దగ్గరకు వచ్చారు. తెలియకనే వారి మధ్య మాటలు ఆగిపోయాయి. లైట్ల వెలుగులో దారిని, చుట్టుపక్కలక్షుణ్ణంగా పరిశీలిస్తూ ఏట్లోకి దిగారు.

ఆ ఏట్లోనే సత్యం పామును తొక్కింది!

'నాగు అక్కడెక్కడయినా నక్కిఉండి, కాటేస్తే?' సత్యం గుండెలు దడదడ లాడాయి.

'అసంభవం. ఇంతమంది మధ్య ఉన్న తనను. . .' ధైర్యంగా అడుగులు వేయసాగాడు సత్యం.

ఏరు దాటితే ఊరు.

చుట్టూ మనుష్యులు.

లైట్లు. . .

నిశ్శబ్దంగా నడుస్తున్నారు.

'ఇంతకూ అది మన సత్యాన్ని వదిరి పెడతాదంటూరా?'

'అబ్బే! తోక తొక్కిన నాగు— అని ఊరకే అన్నారా మన పెద్దోళ్ళు. అది నల పెట్టి తీరుతుంది. త్రాచు పగ పట్టిందంటే కాటేసేవరకు ఉగ్గబడు తుంది.'

రచ్చ మీద మాటలు గింగ్తుస్తు న్నాయి సత్యానికి.

'ఒకసారంటూ — మా అయ్య అయ్య. . .' కావలివాడి కంఠం వినిపిస్తూ ఉంది.

గుండెల్లో ఎక్కడో కలుక్కుమంది సత్యానికి.

'అంతెందుకు? మా పేద్యగాడు ఓ త్రాచును అలాగే గడ్డపారతో చంప బోయాడు. పగం తెగి. . .'— మరొకని గొంతు చెవుల్లో గింగురు మంటున్నా